## ప్రసన్న గురించి మాట్లాడుకోవడమే వేస్ట్ !

- ప్రసన్నకు తెలిసిందల్లా దోచుకోవడం.. దాచుకోవడమే !
- సొంత పార్టీ నాయకులను అదుపులో పెట్టుకోలేక మాపై నిరాధార ఆరోపణలా..
- మాజీ మంత్రినని చెప్పుకునే ఆ మాజీ ఎమ్మెల్యే ఎవరి ప్రభుత్వంలో మంత్రి అయ్యారు
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

2లో



నేటి దినపత్రిక
# సూర్య
18 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం | 06 ఫిబ్రవరి 2025 | పేజీలు 8

అసాంఘిక కార్యకలాపాల

## అడ్డుకట్టే లక్ష్యం

**తిరమన తిప్పలో పోలీసుల కార్డన్‌సర్చ్ ఆపరేషన్**



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :**

సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి సంగం పరిధిలోని తిరమన తిప్పలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, ఆరు మంది ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీలతో కలిపి సుమారు 45 మందితో ఆపరేషన్ చేపట్టగా, దాదాపు 400 ఇళ్ళు తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 45 బైకులు, 5 ఆటోలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ, శాంతి భద్రతలను పరిరక్షణ, అసాంఘిక శక్తుల ఏరివేతే లక్ష్యం అన్నారు. ప్రత్యేక కార్యాచరణ -మిగతా 2లో

# సర్వేపల్లి సమగ్రాభివృద్ధే నా లక్ష్యం

**పశు వైద్యశాలతో పాటు సిమెంట్ రోడ్లను ప్రారంభించిన సోమిరెడ్డి**

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :**

ప్రతి గిరిజన కుటుంబానికి ఫిబ్రవరి నెలాఖరులోపు ఆధార్‌కార్డులు ఇప్పించే బాధ్యతను సచివాలయ ఉద్యోగులకు అప్పగించామని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి రెడ్డి అన్నారు. ముత్తుకూరు మండలం వల్లూరులో బుధవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం సందర్భంగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డిరెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటి నుంచి అండగా నిలుస్తున్న వల్లూరు పంచాయతీ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. వల్లూరు పంచాయతీ ప్రజలు





ఎదుర్కొంటున్న అని సమస్యలను పరిష్కరించి, ప్రజలకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తానన్నారు. ఫిబ్రవరి నెలాఖరులోపు గిరిజనులందరికీ ఆధార్‌కార్డులు ఇప్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే బాధ్యతను సచివాలయ ఉద్యోగులతోపాటు అధికారులకు అప్పగించామన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలాల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలకు వేలాదిగా అర్జీలు వస్తున్నాయని, ప్రతి సమస్యను నిర్ణీత సమయంలోపు పరిష్కరించేందుకు అధికారులతో సమీక్షలు నిర్వహించి సూచనలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ విషయంలో కలెక్టర్ కూడా పర్యవేక్షిస్తున్నారన్నారు. నారా లోకేష్ బాబు దావోస్ వెళ్లినా.. ఢిల్లీ వెళ్లినా.. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో -మిగతా 2లో

## కుట్టు మిషన్లు పంపిణీ

### హోప్ ట్రస్ట్



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం, నియోజకవర్గ ప్రాంతాల్లో సార్డ్స్ ఆధ్వర్యంలో ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను కోలాటాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఎయిడ్స్‌పై అవగాహనతోపాటు నియోజకవర్గంలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తున్న సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అతి తక్కువ కాలంలో ఎంతో మందికి సేవలు చేసి ప్రజల మన్ననలు పొందారు. ఇటు ఉన్నతాధికారుల ప్రశంసలను పొందడమూ మనం చూశాం. అదేవిధంగా బుధవారం సార్డ్స్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ టైటాన్స్ నిర్మల్ కుమార్ హాజరయ్యారు. వారి ద్వారా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ.. ఈ కుట్టుమిషన్ల ద్వారా వారి యొక్క జీవన విధానాలు మెరుగుపడతాయని, మెరుగుపరుచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జాషువా, జయప్రకాష్, డా.విజయవాణి, దిలీప్ కుమార్, వినయ్‌కుమార్, కవిత, ప్రశాంత్, రూప, అనుష్క పాల్గొన్నారు.

రైతులకు కనీస మద్దతు ధర లభించేలా..

## పర్యవేక్షించాలి



లోపల పేజీలో

- అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్

జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర తగ్గకుండా విక్రయించుకునేలా వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు.

టీడీపీ కూటమి ప్రభుత్వంలో

## ప్రజారోగ్యానికి పెద్దపీట



2లో

- వీపీఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మార్చురీకి ఫ్రీజర్ వితరణ
- దివ్యాంగ సర్టిఫికేట్ల జారీ విషయంలో జాప్యం చేయవద్దు
- నైట్ షిఫ్ట్‌కు హాజరు కాని వైద్య సిబ్బందిపై చర్యలు తప్పవు
- వైద్య సిబ్బందికి సూచించిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

# రైతులకు కనీస మద్దతు ధర లభించేలా పర్యవేక్షించాలి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర తగ్గకుండా విక్రయించుకునేలా వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. బుధవారం కలెక్టరు చాంబర్‌లో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా త్వరలో మొదలుకానున్న ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర దక్కేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఈక్రాప్‌ను ఈనెల 25లోగా పూర్తి చేయాలన్నారు. సీసీఆర్‌సీ కార్డులు పొందిన కౌలు రైతులకు అవసరమైన బ్యాంకు రుణాలను మంజూరు చేయించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా జిల్లా సహకారశాఖ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన ప్రాథమిక వ్యవసాయ కోపరేటివ్ సొసైటీల్లో పురుగు మందు రహిత వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. త్వరలో దగదర్తిలోని పీఏసీఎస్‌లో పురుగు మందు రహిత వ్యవసాయ ఉత్పత్తుల స్టాల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డీసీఓ గుర్రప్ప కలెక్టర్‌కు తెలిపారు. పైలెట్ ప్రాజెక్టుగా మార్కెటింగ్ శాఖ పరిధిలో ఒక గోడౌన్, సహకార శాఖ ఆధ్వర్యంలోని ఒక గోడౌన్‌ను జాతీయ గోదాముల అభివృద్ధి ప్రాధికార సంస్థ, న్యూఢిల్లీ వారి గుర్తింపు పొందేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. దీని ద్వారా రైతులకు ఎన్నో ఉపయోగాలున్నాయని కలెక్టర్ చెప్పారు. విడతలవారీగా అన్ని గోడౌన్లకు ఈ గుర్తింపు లభించేలా చర్యలు చేపట్టాలని మార్కెటింగ్, సహకారశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 5 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా.. ఇప్పటికే 3 వేల ఎకరాల్లో డ్రిప్ పరికరాలు అమర్చినట్లు ఏపీఎంఐపీ పీడీ శ్రీనివాసులు కలెక్టర్‌కు వివరించారు. మిగిలిన 2 వేల ఎకరాల డ్రిప్ పరికరాల ఏర్పాటు లక్ష్యాన్ని త్వరగా అధిగమించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ అనుబంధ శాఖలన్నీ రైతులకు మేలు జరిగేలా నిర్దేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సత్యవాణి, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, డీసీఓ గుర్రప్ప, పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్‌నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ప్రకృతి వ్యవసాయ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మాలకొండయ్య, మార్కెటింగ్ శాఖ ఏడీ అనిత, మార్క్‌ఫెడ్ డీఎం పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో పర్యటించిన జెడ్పీ సీఈఓ విద్యారమ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి విద్యారమ బుధవారం ఆత్మకూరు మండలంలో పర్యటించారు. అప్పారావుపాలెం గ్రామంలో మండలంలోని 14 గ్రామాలకు నీటి సరఫరా చేయాల్సిన సీపీఐ డబ్ల్యుఎస్ స్కీంను పరిశీలించారు. ప్రస్తుతం స్కీము మరమ్మతులకు గురై వినియోగంలో లేనందున తిరిగి స్కీమును పునరుద్ధరించడానికి ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి తగు సూచనలు అందజేశారు. ఈనెల 9న ఆంధ్రప్రదేశ్ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, మంత్రులు పొంగూరు నారాయణ, జనార్ధన్‌రెడ్డి, సత్యాకుమార్, సవితలు శంకుస్థాపన గావించనున్న పంచాయతీరాజ్ అతిథి గృహ స్థలాన్ని పరిశీలించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఆమె రికార్డులను పరిశీలించారు. మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులతో వివిధ పథకాలకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలను అన్ని గ్రామ పంచాయతీలలో వినియోగంలోకి తీసుకురావాలని, పరిశుభ్రమైన తాగునీరు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు కేతా వేణుగోపాల్ రెడ్డి.. సీఈఓకు పుష్పగుచ్ఛంతో సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో రమణయ్య, ఎంపీడీవో ఐజాక్ ప్రవీణ్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ మోహన్‌రావు, ఏఈ ఆర్డబ్ల్యూఎస్, ఏఈ పిఆర్, ఈఓఆర్‌డి, కార్యాలయ పరిపాలనాధికారి శ్రీనివాసరావు, జిల్లా పరిషత్తు కార్యాలయ పరిపాలన అధికారి రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది హాజరయ్యారు.

## ప్రసన్న గురించి మాట్లాడుకోవడమే వేస్ట్ !

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** అస్తిత్వం చాటుకోవడానికే మాజీ ఎమ్మెల్యే ప్రసన్న ప్రెస్‌మీట్‌లు పెట్టి మీడియా ముందు కపట నాటకాలు ఆడుతున్నాడని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఫైర్ అయ్యారు. కోవూరులో పాత్రికేయులు అడిగిన ఓ ప్రశ్నకు ఆమె సమాధానం చెబుతూ.. సొంత పార్టీ నాయకులను నియంత్రించుకోలేక టీడీపీ నేతలను ఆడిపోసుకుంటున్న ప్రసన్న తీరు.. అతని అసమర్థతకు అద్దం పడుతుందన్నారు. పనీపాట లేని మాజీలు పబ్లిసిటీ కోసం ప్రెస్‌మీట్లు పెడుతున్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. మాజీ మంత్రినని చెప్పుకునే ప్రసన్న వైసీపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారా.. టీడీపీ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారా.. చెప్పాలని ప్రశ్నించారు. దోచుకోవడం, దాచుకోవడమే టార్గెట్‌గా పెట్టుకొని స్వలాభం తప్ప సామాన్యుల కోసం పని చేసిన చరిత్ర లేని మాజీల మాటలను మీడియా కూడా లైట్ తీసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యం

*(మొదటి పేజీ తరువాయి)*

ద్వారా జిల్లాలో హింసాత్మక చర్యలు అరికట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన ఆదేశాలు.. అతిక్రమించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు నమోదు చేస్తామన్నారు. ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, వెండి, బంగారు వంటి చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్ధాలు, మాదకద్రవ్యాలు వంటి వాటివి గుర్తించి స్వాధీన పరుచుకోవడం, సంగం పరిధిలోని తిరమన తిప్పలోని ప్రతి ఇంటిని పోలీసులు క్షుణ్ణంగా శోధించారని తెలిపారు.

# టీడీపీ కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట



**కోవూరు, మేజర్‌న్యూస్ :** మెరుగైన వైద్య సేవలు అందివ్వడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సంబంధిత విషయాలపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి డాక్టర్లను కోరారు. హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ హోదాలో కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జరిగిన సమీక్షా సమావేశానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి హాజరయ్యారు. అటెండెన్స్ రిజిస్టర్ తెప్పించుకొని డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది హాజరును పరిశీలించారు. కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో అందిస్తున్న వైద్య సేవల గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మార్చురీలో మృతదేహాలు భద్రపరిచేందుకు ఫ్రీజర్ లేదన్న విషయాన్ని తెలుసుకొని వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆసుపత్రికి కావాల్సిన ఫ్రీజర్, వాటర్‌ప్లాంట్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. మెడిసిన్స్ కొరత లేకుండా చూసుకోవాలని ఫార్మసిస్ట్‌కు సూచించారు. గత కొన్ని నెలలుగా సెలవులో ఉన్న గైనకాలజిస్ట్ స్థానంలో వీలైనంత త్వరగా కొత్త వారి నియామకానికి సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని కోరారు. అత్యవసర వైద్య సేవలకై నైట్‌షిఫ్ట్‌లో వైద్య సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మీడియా మాట్లాడుతూ.. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వైద్య ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తూ, బడ్జెట్‌లో 18 వేల 421 కోట్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు. కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ స్థానంలో 5 కోట్ల వ్యయంతో నూతన భవనం నిర్మించే విషయమై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్‌కు వెళ్లి వైద్యం చేయించుకోలేని పేదల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని కోరారు. అంగవైకల్యం ఉన్నవారికి ఇచ్చే దివ్యాంగ సర్టిఫికెట్ల విషయంలో జాప్యం చేయవద్దని ఈ సందర్భంగా డాక్టర్లను ఆదేశించారు. అనంతరం ఆసుపత్రిలో వార్డులను సందర్శించి రోగులకు అందించే వైద్య సేవల గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో కోవూరు డాక్టర్ వెంకట చలపతి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు మల్లికార్జునరెడ్డి, సుగుణమ్మ, పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, టీడీపీ నాయకులు అత్తిపల్లి శివారెడ్డి, కాటంరెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ పార్వతి, కోవూరు సర్పంచ్ విజయమ్మ, వేగూరు సర్పంచ్ అమరావతి, టీడీపీ మండల అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ యాకసిరి వెంకటరమణమ్మ, మైనారిటీ నాయకులు జహంగీర్ పాల్గొన్నారు.

# సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే నా లక్ష్యం



*(మొదటి పేజీ తరువాయి)*

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ రాష్ట్రానికి పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నదుల అనుసంధానంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సాగు, తాగునీటి సమస్య లేకుండా చేసే ప్రయత్నం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కృష్ణపట్నంలోని 2600 ఎకరాల రిలయన్స్ భూముల్లోనూ సోలార్ సంబంధిత మూడు పరిశ్రమల ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు. మూడు, నాలుగు నెలల్లో పరిశ్రమలు ప్రారంభించకపోతే అప్పట్లో భూములను త్యాగం చేసిన రైతులు తిరిగి వాటిలోకి ప్రవేశించే పరిస్థితి వస్తుందని అనిల్ అంబానీ ప్రతినిధులకు సూచించానని చెప్పారు. త్వరలో వరి కోతలు ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో 300 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు జిల్లా అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ధాన్యంలో వీలైనంత వరకు తేమ లేకుండా ఆరబెట్టి కనీస మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఐదు లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, సుమారు రూ.10 లక్షలతో నిర్మాణం పూర్తయిన పశువైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. స్థానిక అధికార పార్టీ నాయకులు వల్లూరు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదు పనులకు ఆమోదం తెలుపుతూ మంజూరయ్యేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా 37 మందికి ఇంటి నివేశ అధీన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. గిరిజన సంక్షేమమే తమ ప్రధాన ఉద్దేశమన్నారు. అవసరమైన ఆధార్‌తో పాటు రేషన్ కార్డులు మంజూరు అయ్యేవిధంగా ప్రభుత్వంతో పాటు అధికార నాయకులు కూడా శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, తిరుపతి గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్, నాయకులు రామ్మోహన్ రెడ్డి, శీనయ్య, ఏడుకొండలు, షఫీ, షేక్ అలిముత్తు, నాగేంద్ర, సతీష్, మాజీ ఎంపీపీ దీనయ్య, ఎంపీడీవో నాగమణి, పంచాయతీ కార్యదర్శి భారతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వరికి గిట్టుబాటు ధరపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీక్ష



- దళారుల బారి నుంచి రైతులను కాపాడండి
- ప్రభుత్వ దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన ప్రతి వడ్ల గింజ ప్రభుత్వం కొనేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్‌లోని వీపీఅర్ నివాసంలో ఎమ్మెల్యే రెవెన్యూ, అగ్రికల్చర్, సివిల్ సప్లై, కో ఆపరేటివ్ శాఖలకు చెందిన అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. కోవూరు నియోజకవర్గ పరిధిలో సుమారు 60వేల ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని దాదాపు 1లక్ష 80వేల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుందన్నారు. ఫిబ్రవరి నెలాఖరు నుంచి వరి కోతలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేసేందుకే ఈ సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం పుట్టికి ధాన్యానికి 19వేల720 రూపాయలుగా ప్రకటించి వుందని అధికారులు చొరవ తీసుకొని అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేయాలన్నారు. రైతులు తొందరపడి ధాన్యం దళారులకు అమ్మ వద్దని ఖరీఫ్ మరియు రబి 2024-25 సీజన్లు పూర్తయ్యే వరకు ధాన్యం సేకరణ జరుగుతుందన్నారు. కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా 80కి పైగా రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# వెంకటయ్య మృతి పార్టీకి తీరని లోటు : కాకర్ల సోదరులు



**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** మండల తెలుగుదేశం పార్టీ కురువృద్ధుడు, మాజీ సర్పంచ్, ఇలా ఎన్నో పదవులు అలంకరించిన తెలుగుదేశం పార్టీ నాయకులు వెంగళశెట్టి వెంకటయ్య మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటుని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, వారి సోదరులు కాకర్ల వెంకట్, కాకర్ల సునీల్, తెలిపారు. బుధవారం నాడు వెంకటయ్య స్వగ్రామం సంగసానిపల్లి కి విచ్చేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుమారుడు వెంగల్ శెట్టి వెంకటరావును, వెంగల్ శెట్టి వెంకటేశ్వర్లుని అడిగి అకాల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మరణించిన సమయంలో తాను అమెరికాలో ఉన్నానని, అందుచేతనే రాలేకపోయానని, మరణ వార్త తెలిసిన వెంటనే చాలా బాధపడ్డానని కుటుంబ సభ్యులకు వివరించారు. మండల రాజకీయాలలో కుటుంబ సభ్యులకు తగిన గుర్తింపు ఇచ్చి, కుటుంబానికి అండగా ఉండి ముందుకు తీసుకుని పోతానని తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు వెంగల్‌శెట్టి వెంకటయ్య, ఈ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీకి జీవం పోశారని తెలిపారు. ఆయన పోరాటాల వల్ల సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ ఊపిరి పోసుకుందని గుర్తు చేశారు. నేటి తరం నాయకులు ఆయన రాజకీయ పోరాటాలను ఆదర్శంగా తీసుకొని రాజకీయాలకు వన్నె తీసుకురావాలని తెలిపారు. పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన వాటిని లెక్కచేయకుండా ధైర్యంతో తెలుగుదేశం పార్టీని నేనున్నాను అనే ధైర్యంతో పార్టీని ముందుకు తీసుకుని పోయారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు సిద్ధాంతం ముఖ్యమని సమిష్టిగా పోరాడితే ఎన్ని కష్టాలైనా ప్రజల కోసం ఎదురుకోగలమని చెప్పిన గొప్ప వ్యక్తి వెంకటయ్యని తెలిపారు. పార్టీ అధికారంలో లేని సమయంలో సైతం సీతారాంపురం మండలంలో నాలుగు పంచాయతీలు గెలిపించి మండలంలో తెలుగుదేశం పార్టీ సత్తాను చాటారని, ముఖ్యంగా సీతారాంపురం పంచాయతీని గత 20 సంవత్సరాల నుంచి తెలుగుదేశం పార్టీ కంచుకోటగా మలిచిన గొప్ప వ్యక్తి వెంకటయ్యని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కప్ప ప్రభాకర్ రాజు, గౌరవ అధ్యక్షులు ముత్తంశెట్టి చెన్నకేశవులు, వరంగల్ శెట్టి వెంకటేశ్వర్లు, సీతారాంపురం సర్పంచ్ కొండవీటి కంటి భాగకుమారి, ఎడమ ప్రవీణ్, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్, ముత్తూరు సుమన్, నేలటూరి జాషువా, మదిన ఆదెయ్య, పోకల రామచంద్ర, తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, నల్లి రామయ్య,గెంటెన శేఖర్, తురక వెంకటేశ్వర్లు, సోమనబోయిన రాజశేఖర్, జమ్మలమడుగు ఇజ్రాయిల్, జోడు బాబయ్య, గుడిపాటి విజయకుమార్, దాది బోయిన మహా లక్ష్మయ్య, కరుణాకర్‌రెడ్డి, ఎనవల సుబ్బారావు, పిడతల తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు పార్టీ కార్యకర్త కావేటి బాలయ్య మృతి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం అల్లిమడుగు పంచాయతీ తెల్లగుంట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్కిస్టు కార్యకర్త కావేటి బాలయ్య బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వారి పార్థివ దేహానికి జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ పులిగండ్ల శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరాములు, మాల్యాద్రి, బోగోలు మండల సిపిఎం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్యలో పూల మాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1990 నుంచి పార్టీలో ఉంటూ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం గ్రామ సమస్యల కోసం పోరాటం చేసినటువంటి నాయకులు వారు చనిపోవడం పార్టీకే కాకుండా గ్రామానికి కూడా తీరని లోటని భారత కమ్యూనిస్టు పార్టీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్‌లు గడ్డ వెంకయ్య, కాటయ్య, పాశం శేషాద్రి పాల్గొని నివాళులర్పించారు.

## గ్రంధి విగ్రహ శంకుస్థాపనకు తరలిరండి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో, నియోజకవర్గ ప్రాంతంలో గ్రంధి యానాదిశెట్టి అంటే తెలియని వారు తెలియని పేద ప్రజలు గిరిజనులు బహుశా ఉండరేమో కావలి నియోజకవర్గంలో మకుటం లేని మహారాజుగా పేదల పాలిట పెన్నిధి అలాగే రాజకీయాల్లో అపజయం ఎరుగునటువంటి వ్యక్తి ఆర్యవైశ్య నాయకుడైన స్వర్గీయ గ్రంధి యానాదిశెట్టి కాంస్యం విగ్రహం శంకుస్థాపనకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు మాగుంట పార్వతమ్మ ట్రంకు రోడ్డులోని పొట్టి శ్రీరాములు సెంటర్ నందు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని, కావలి పట్టణ నియోజకవర్గ ప్రజలకు ఆర్యవైశ్యులు గ్రంధి అభిమానులకు తెలియజేస్తున్నారు. కావలి పట్టణంలో చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా అలాగే మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా సుదీర్ఘ కాలం పదవులు అనుభవించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## యువతీయువకులకు ఉపాధి కల్పనకు రుణాలు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంలోని యువతీ యువకులకు ఉపాధి నిమిత్తం బీసీ, ఎస్సీ, కాపు, కమ్మ, వైశ్య యువతి యువకులకు ఉపాధి రుణములు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని అభ్యర్థులు ఓబి ఎంఎంఎస్ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆన్‌లైన్ గడువు 07వ తేదీ నాటికి ముగిస్తుందని కనుక యువతీ యువకులు సకాలంలో ఉపాధి రుణములు కొరకు దరఖాస్తు చేసుకొన వలసిందిగా మండల ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు.

## షేక్ ఇమ్రాన్‌ను పరామర్శించిన ఆదాల



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 2వ డివిజన్ గుడిపల్లిపాడుకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముస్లిం మైనారిటీ విభాగం కార్యకర్త ఇమ్రాన్‌ను పరామర్శించారు. ఇటీవల షేక్ ఇమ్రాన్ తండ్రి కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం గుడిపల్లిపాడులోని వారి నివాసంలో ఆయనను మాజీ ఎంపీ ఆదాల పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. షేక్ ఇమ్రాన్ ను పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మొయినుద్దీన్, షేక్ సంధానీబాషా, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

## రాయితీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** బీసీ కార్పోరేషన్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాయితీ రుణాల కోసం అర్హులైన వారు ఈనెల 7వతేదిలోపు ఓబిఎంఎస్ పోర్టల్లో దరఖాస్తులు దాఖలు చేసుకుని తనకార్యాలయంలో అందింజేయాలని ఎంపీడీవో అప్పాజీ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 8 నుండి 11వ తేదీ వరకు ధరఖాస్తుల పరిశీలన, 12 నుండి 14వరకు మండల అధికారులు, బ్యాంక్ అధికారులు, క్షేత్ర పరిశీలన చేసిలబ్దిదారుల ఎంపిక, 17 నుండి 20 వరకు బ్యాంకర్లు ఇచ్చిన లబ్దిదారుల జాబితా మంజూరుకు జిల్లా అధికారులకు నివేదిం నడుం, 21 నుండి 23 వరకు జిల్లాకలెక్టర్ మంజూరు పంపుతారన్నారు. బీసీ, ఇడబ్ల్యూఎస్, కాప్పుకల అర్హులైన లబ్దిదారులు ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ మతాలు పాటోలతో దరఖాసు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

# రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న వీఎస్‌యూ విద్యార్థులు



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** క్రమ సింహపురి విశ్వవిద్యాలయం (వీఎస్‌యూ) ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ప్రతిష్టాత్మక గణతంత్ర దినోత్సవ పరేడ్లో పాల్గొని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీల ప్రశంసలు అందుకున్నారు. విశ్వ విద్యాలయ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థిని ఎల్.తేజస్వి పరేడ్‌లో పాల్గొనగా, ఎం.షాలిని, బి.యుగంధర్ వేడుకలకు ప్రత్యక్ష సాక్షులయ్యారు. విద్యార్థుల విజయాన్ని విశ్వవిద్యాలయానికి గర్వకారణంగా అభివర్ణించిన వైస్ చాన్సలర్ ఆచార్య ఎస్.విజయ భాస్కర రావు, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఉదయ శంకర్ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయ విద్యార్థులు తమ ప్రతిభతో వర్సిటీకి వన్నె తెచ్చారని ప్రశంసించారు. నిర్వహించిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వీఎస్‌యూ కావలి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.వీరారెడ్డి, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బీవీ సుబ్బారెడ్డి, ఎస్‌బీ సాయినాథ్ పాల్గొన్నారు.

## ఖాజావలికి ఆదాల పరామర్శ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డి నోడ మాజీ డైరెక్టర్ షేక్ ఖాజావలిని పరామర్శించారు. ఇటీవల మాజీ డైరెక్టర్ షేక్ ఖాజావలి సతీమణి కాలం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ మసీద్ సెంటర్లోని ఖాజావలి నివాసంలో ఆయనను మాజీ ఎంపీ ఆదాల పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. షేక్ ఖాజావలని పరామర్శించిన వారిలో నెల్లూరు విజయ డైయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏపీ స్టేట్ ఎమ్మెల్సీ మాజీ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, మాజీ హౌసింగ్ బోర్డు డైరెక్టర్ సిహెచ్ హరిబాబు యాదవ్, జడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి, పార్టీ నాయకులు కొండేటి నరసింహారావు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కల్లూరు లక్ష్మీరెడ్డి, వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ మొయినుద్దీన్, బెల్లంకొండ వెంకయ్య, నాని తదితరులు ఉన్నారు.

## కూరగాయల మార్కెట్‌లో వాహనల స్టాండ్ ఏర్పాటు చేయాలి : సీపీఎం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కూరగాయల మార్కెట్ వద్ద వాహనాల స్టాండ్‌ను ఏర్పాటు చేయాలని ఆత్మకూరు సీపీఎం పార్టీ పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు కోరారు. బుధవారం కూరగాయల మార్కెట్‌ను డేవిడ్‌రాజు పరిశీలించారు. మార్కెట్‌కు వచ్చే ప్రజలు తమ వాహనాలను రోడ్డుపై అడ్డంగా ఎక్కడపడితే అక్కడ ఏర్పాటు చేయడం వల్ల వెనక వచ్చే వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందికరంగా ఉంటుందని మార్కెట్‌కు ఉత్తరం వైపు ఉన్న ఖాళీ స్థలంలో వాహనాలు నిలిపే స్టాండ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. అలాగే మార్కెట్లో పారిశుధ్య లోపం ఎక్కువగా ఉందని ఎప్పటికప్పుడు పారిశుధ్యం సరి చేసేందుకు ఇక్కడ ప్రత్యేకంగా ఇద్దరు పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని ప్రజా ఆరోగ్యం దృష్ట్యా మున్సిపల్ అధికారులు దీనిపై దృష్టి సారించాలని డేవిడ్ రాజు కోరారు.



**అమ్మవారి మహోత్సవాల్లో..**

## కూచిపూడి నాట్య ప్రదర్శన

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ వాసులైన జహాన్వి, కార్యనిర్వాహకాలు జమున ఆధ్వర్యంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరుగుతున్న శ్రీ శ్రీ మావుళ్ళమ్మ తల్లి అమ్మవారి 61వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన జయం కూచిపూడి నాట్యాలయ విద్యార్థినిలు భావన, ఆరాధ్య, నిఖిత, సమన్విత, ప్రాణమ్య, మాన్వి, సంహిత, శ్రీదేవిజ్ఞులు వారు తమ నాట్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. ఈనాట్య ప్రదర్శన అక్కడ భక్తులను అతిథులుగా హాజరైన వారిని ఆకట్టుకున్నారు. అనంతరం ఆలయ ఈవో చేతుల మీదుగా విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేశారు.



## బిడ్డ కోసం తల్లి - తల్లి మొక్కు కోసం బిడ్డ

**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ప్రతి మహిళకి వివాహానంతరం మాతృమూర్తి అయి పిల్లల్ని కని వారిని ఒక ఉన్నత స్థానాల్లో చూసిన తర్వాతే వారి జీవితం సంపూర్ణంగా అనిపిస్తుంది. అదే ఆ మహిలళకు సంతానమే లేకపోతే వారి జీవితంలో వెలితిని ఆ భగవంతుడు కూడా తీర్చలేడు. నెల్లూ రు ములాపేటలోని స్థానికురాలు నెల్లూరు సులోచన 30ఏళ్ల కిందట తనకి సంతానం లేదని బాధపడుతూ ఉండేది. ఎన్ని ఏళ్లు ఎదురు చూసినా సంతానమే కలగకపోవడంతో, నెల్లూరు గ్రామ దేవత శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారిని తనకు సంతానం కలిగితే, తనకు కలిగిన సంతానంతో అమ్మవారి ఘటం ఎత్తిస్థాను అని మొక్కుకొంది. అలా మొక్కుకున్న తల్లి కోర్కెను ఆమె కుమారుడు నెల్లూరు భాను ప్రకాష్ తన వివాహానికి రెండు రోజుల ముందు బుధవారం ఇరుకళల పరమేశ్వరి దేవస్థానంలో తన తల్లి మొక్కును తీర్చడం సంతోషంగా ఉందని తెలిపారు. అమ్మవారి వేషంలో ఈ వరుడు ఎంతో చూడ ముచ్చటగా అమ్మ పరమేశ్వరిని తలపించాడు.



**విద్యార్థులకు విద్యా బోధన**

## ఆనంద దాయకంగా ఉండాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విద్యా బోధన ఆనంద దాయకంగా ఉండాలని ఎంఈఓ-1 మస్తాన్ వలి పేర్కొన్నారు. ఈయన బుధవారం పట్టణంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసి విద్యార్థుల అభ్యసనా, పఠనా నైపుణ్యాలను పరిశీలించారు. అలాగే ఎంఈఓ-2 శ్రీనివాసులు మండలంలోని వెంగళరావునగర్ మెయిన్, ఉర్దూ పాఠశాలలను తనిఖీ చేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. తరగతి వారిగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలందించారు.

## ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆటోవాలాలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ-2 శ్రీనివాసులు కోరారు. ఆయన బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ఆటోవాలాలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. సూచించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే అటోలు నిలిపి క్రమపద్ధతిలో వెళుండాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్‌లు తప్పనిసరిగా కలిగి పుండాలన్నారు. యూనిఫాం ధరించాలని అటో వెనుక వైపు, ఇరువైపుల ప్రయాణిలను ఎక్కించి నడవరాదన్నారు మద్యం సేవించి ఆటోలు నడపరాదన్నారు. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఆటోల్లో ఎక్కె ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని తెలిపారు.

**మార్చి నాటికి ఇంటి, కులాయి**

## పన్నులు వసూలు చేయాలి




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 15వ తేదీలోపు పంచాయతీల్లో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు వినియోగంలోకి తీసుకురావాలని ఆత్మకూరు డీఎల్పీవో దాసరి నారాయణరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి వాటి నిర్వహణపై తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఆనం తరం ఆయన మాట్లాడుతూ.. మార్చి చివరి నాటికి పంచాయతీల్లో ఇంటి, కొళాయి పన్నులు నూరు శాతం వసూలు చేయాలన్నారు. వేసవి దృష్ట్యా మంచినీటి పథకాలకు సమగ్రంగా పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కరీముల్లా, నాగూర్ బి, హీనా, జ్యోత్స్న, భవాని, శేఖర్, తేజ, అంజనేయులు, వీరేంద్ర, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ముత్తుకూరు పంచాయతీ పనులకు 27మంది టెండర్లు


- సమావేశం నిర్వహణలో ఆమోదం తెలపాలి
- గ్రామ పంచాయతీ కార్యదర్శి జగదీష్



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనులు నిర్వహించే ప్రక్రియలో స్థానిక పంచాయతీ పాలకవర్గం ఇటీవల టెండర్లు పిలిచింది. ఈ సందర్భంగా బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టెండర్ బాక్స్ నందు 27మంది టెండర్లు దాఖలు చేయడం జరిగింది. మధ్యాహ్నం మూడు గంటలకు జగదీష్ టెండర్లు ఓపెన్ కార్యక్రమాన్ని చేశారు. టెండర్లు వేసిన వారు సమక్షంలో ఈ కార్యక్రమాన్ని జరిపారు. ఈ సందర్భంగా పారిశుధ్యం కార్మికులను సరఫరా చేసేందుకు 14 మంది టెండర్లు వేశారు. అదే విధంగా పబ్లిక్ హెల్త్ సామాగ్రి సరఫరా చేసేందుకు ఇద్దరు టెండర్లు వేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు. విద్యుత్ పరికరాలు సరఫరా చేసేందుకు 6మంది, త్రాగునీటి సరఫరా విభాగం పరికరాలు సరఫరా చేసేందుకు ఐదు మంది టెండర్లు వేసినట్లు పంచాయతీ కార్యదర్శి మీడియాకు చెప్పినారు. 27మంది టెండర్లను పంచాయతీ పాలకవర్గం పరిగణలోకి తీసుకుంటుందని అన్నారు. పంచాయతి పాలకవర్గానికి ఆమోద యోగ్యమైన టెండర్లను పరిశీలించి ఆమోదం తెలుపుతుందన్నారు. త్వరలోనే పంచాయతీ సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. చివరి నిర్ణయం పంచాయతీ పాలకవర్గం తీసుకుంటుందని కార్యదర్శి తెలిపారు.

# గత పరిపాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం

### సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ పరిపాలనలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయినట్లు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు. బుధవారం వల్లూరు గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఎమ్మెల్యే నిర్వహించారు. ఐదు లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, సుమారు పది లక్షల రూపాయలతో నిర్మాణం పూర్తయిన పశువైద్యశాల భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయడం జరిగింది. స్థానిక అధికార పార్టీ నాయకులు వల్లూరు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఎమ్మెల్యే చేశారు. ఈ సందర్భంగా ఆయన ఐదు పనులకు ఆమోదం తెలుపుతూ మంజూరు అయ్యేవిధంగా చూస్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా 37మందికి ఇంటి నివేశ ఆధీన ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. గిరిజన సంక్షేమమే తమ ప్రధాన ఉద్దేశం అన్నారు. అవసరమైన ఆధార్‌తోపాటు రేషన్ కార్డులుమంజూరు అయ్యేవిధంగా ప్రభుత్వంతో పాటు అధికార పార్టీ నాయకులు కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, జనరల్ సెక్రెటరీ మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షుడు ఈపూరు మునిరెడ్డి, తిరుపతి పార్లమెంటు గౌరవాధ్యక్షులు కొత్తపల్లి రమేష్ కుమార్, పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, శీనయ్య, ఏడుకొండలు, షఫీ, షేక్ అలిముత్తు, నాగేంద్ర, సతీష్, మాజీ ఎంపీపీ దీనయ్య, ఎంపీడీవో నాగమణి, పంచాయతీ కార్యదర్శి భారతి రెడ్డి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇడిమెపల్లి, ఈదగాలి గ్రామాల్లో..

# పొలంపిలుస్తోంది



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం ఇడిమెపల్లి, ఈదగాలి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'పొలంపిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వరి పంట సాగు, పురుగుల నివారణ, ఎరువుల వినియోగం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎలుకల నివారణ కోసం బ్రోమోడాయిలైన్ మందును ఉచితంగా పంపిణీ చేయగా, సుడి దోమ నియంత్రణకు పెక్సలాన్ మందు పిచికారీ చేయాలని సూచించారు. చివరి దశలో 35 కేజీల యూరియా, 15 కేజీల పొటాష్ వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు. రైతులు తమ పేర్లు ఈ-పంటలో నమోదు చేసుకోవాలని సూచించారు.

## తరగతుల విలీనం నిలిపివేయాలి



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని 17వ వార్డులో ఉన్న పాఠశాలలోని 3, 4, 5 తరగతులను తొలగించరాదని ఆ వార్డు ప్రజలు కోరారు. ఈ పాఠశాలలోని 3, 4, 5 తరగతులను ఇతర పాఠశాలలో విలీనం చేసేలా ప్రభుత్వం ప్రతిపాదించింది. అందుకు వ్యతిరేకంగా బుధవారం వారంతా పాఠశాల వద్ద నిరసన తెలిపారు. ఎంఈవోకు వినతిపత్రం అందజేశారు. తమ పాఠశాలలో 3, 4, 5 తరగతులను తొలగించడం నిలిపివేయాలని వారు కోరారు. ఆత్మకూరు మునిసిపల్ పరిధిలోని 17వ వార్డు ఎంపీయూపీ పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన అనంతరం మండల విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం ఇస్తూ తమ బిడ్డలు దూరంగా ఉన్న పాఠశాలకు వెళ్లడం ఇబ్బందిగా ఉంటుందని తెలిపారు.

## ఉపాధి పనులను తనిఖీ చేసిన అధికారులు




**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం అనుమసముద్రం గ్రామం లోని గత ప్రభుత్వం అందజేసిన ఇంటి నివేశ స్థలాల్లో జరిగిన ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులను బుధవారం డ్వామా క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హౌస్ సైట్స్‌లో జరిగిన ఉపాధి పనులను పరిశీలించి పూర్తి వివరాలను క్వాలిటీ కంట్రోల్ అధికారి సతీష్ బాబు సేకరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ క్వాలిటీ కంట్రోల్ అధికారి షేక్ ఖలీల్, ఏపీవో సునీల్ కుమార్, ఈసీ రవి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## నాగులపాడు పాఠశాల విలీనం పట్ల ఆందోళన



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నాగులపాడు ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను చెర్లో ఎడవల్లి ప్రాథమిక పాఠశాలలో కలపడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచి ఎస్. వెంకటరమణా రెడ్డి,ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. తమ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు చక్కగా బోధిస్తున్నారని, 3, 4, 5 తరగతులను చెర్లోయడవల్లి పాఠశాలలో విలీనం చేస్తే చిన్నారులకు ఇబ్బందికరంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని వారు కోరారు. ఈ మేరకు మండల విద్యా శాఖధికారికి వినతిపత్రం అందజేశారు.

## ఆర్ఎస్ఆర్ కళాశాలలో వరల్డ్ క్యాన్సర్ డే




**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలం కడనూతల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం 'వరల్డ్ క్యాన్సర్ డే' ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకురాలైన డాక్టర్ లక్ష్మి వరల్డ్ క్యాన్సర్ డే గురించి ప్రసంగించినట్లు తెలిపారు. డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ.. క్యాన్సర్ రావడానికి గల కారణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, దాని అనర్థాలు గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలుకల నివారణ కీలకం

**విడవలూరు, మేజర్‌న్యూస్ :** వరిసాగులో ఎరుకల నివారణ కీలకమని కోవూరు వ్యవసాయ శాఖ సంచాలకులు డి.సుజాత అన్నారు. మండలంలోని అలాగానిపాడు, ముదివర్తి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎలుకలను నివారించాలని లేకపోతే వాటి ప్రభావంతో దిగుబడులు తగ్గుతుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ పంటను నమోదు చేసుకొని ధాన్యాన్ని వికరించే సమయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య విస్తరణ అధికారులు కామాక్షి, సాయిలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన నగల దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సీతారామపురం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సీతారాంపురం బస్టాండ్ సెంటర్లో పసుపులేటి వికాస్ బాబుకు చెందిన నూతన నగల దుకాణంను బుధవారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మండల గౌరవాధ్యక్షులు మొత్తంశెట్టి చెన్నకేశవులు, పబ్బులేటిపల్లి సర్పంచ్ ఆదెయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కాకర్ల సురేష్ రిబ్బన్ కట్ చేసి నగల దుకాణం ప్రధాన ద్వారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. పసుపులేటి వికాస్‌బాబు చెందిన నగల దుకాణం నిరంతరం అభివృద్ధి పథంలో నడిచి మంచి లాభాలు పొందాలని తెలిపారు. రాజకీయాల్లో సైతం వికాస్ బాబు చాలా చురుగ్గా ఉన్నారని, ఆయన సేవలను పార్టీ గుర్తించి మరింత ముందుకు తీసుకుని పోతుందని భరోసా ఇచ్చారు. యువత కేవలం ఉద్యోగ రంగంలో మాత్రమే కాకుండా, వ్యాపార రంగంలో సైతం రాణించాలని తెలిపారు. బీటెక్ పూర్తి చేసిన వికాస్‌బాబు చిన్న వయసులోనే నగల దుకాణాన్ని ప్రారంభించి సీతారాంపురం మండల ప్రజలకు మెరుగైన బంగారు ఆభరణాలు, అన్ని రకాల మోడల్స్‌లో ఈ ప్రాంత ప్రజలకు అందించాలని ఉద్దేశంతో, ఈ నగర దుకాణాన్ని ప్రారంభించడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు.



ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ గౌరవ అధ్యక్షులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, దేవర వెంకటేశ్వర్లు, పిడుగు రమేష్, సింగార నాగేష్, వాణిజ్య విభాగ దక్షులు రఘు, కరుణాకర్ రెడ్డి, ఓబయ్య, పెడతల తిరుపతయ్య, జయ రాములు, పెద్ద గౌస్, ఎస్‌కే బాష, తదితరులు పాల్గొన్నారు.

# గద్దలు తిప్ప వద్ద భూములను పరిశీలించిన తహసిల్దార్



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని సైదాపురం పంచాయతీ పరిధిలో నివసిస్తున్నటు వంటి గిరిజనలు దళితులు సర్వే నంబర్ 793 భూమిని 37 మంది గిరిజనులు దళితులు గత ఐదేళ్ల క్రితం గద్దలతిప్ప వద్ద ఉన్నటువంటి భూమిలో రాళ్లు చెట్టు మొక్కలు తీసుకొని వర్షా ధార పంటలు మినుము, పెసర మొదలగు పంట లు వేసుకుని జీవనం సాగిస్తున్నామని మాకు సెంటు భూమి కూడా ఎక్కడా లేదని మాకు భూమి హక్కు కల్పించగలరని సోమవారం తహ సిల్దార్‌కు అర్జీలు ఇవ్వగా బుధవారం స్పందిం చిన సైదాపురం మండల తహసిల్దార్ గద్దల తిప్ప వద్దకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి భూములను పరిశీలించి అక్కడే ఉన్నటువంటి గ్రామ ప్రజలకు ఇది తిప్ప పోరంబోకు అని ఈ భూమి ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పారు. భూమి లేని వారు తన వద్దకు వచ్చి అర్జీలు సమర్పించినట్లయితే పంచాయతీ పరిధిలో ఎక్కడ ఎంత భూమి ఉందో పరిశీలించి భూమిలేని వారందరికీ న్యాయం చేస్తానని. తెలియజేశారు. తిప్ప పోరంబోకులో ఎప్పటినుంచో సాగులో ఉన్నటువంటి భూమిని ఉన్నత అధికారులతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకో పడుతుందని తెలిపారు.

# వెన్నుపోటు దారుల మాటలు అర్ధరహితం

- అధికారం కోసం దొడ్డిదారి తొక్కడం సరికాదు
- పార్టీ మారిన కౌన్సిలర్లు పదవులకు రాజీనామా చేయాలి
- వైసీపీ ప్రభుత్వ హయాంలోనే రూ.కోట్లతో కోవూరు అభివృద్ధి
- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరిచలపతిరావు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్‌సీపీ గుర్తుతో ఎన్నికల్లో గెలుపొంది నేడు అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి పార్టీ మారిన వారు మాట్లాడుతున్న మాటలు అర్థరహితమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి వీరిచలపతిరావు అన్నారు. బుధవారం కోవూరు నియోజకవర్గానికి సంబంధించిన బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు, విడవలూరు మండలాల పార్టీ కన్వీనర్లు, బుచ్చి నగర పంచాయితీ కౌన్సిలర్లతో కలసి నెల్లూరు నగరంలోని డైకస్‌రోడ్డులో ఉన్న పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ.. బుచ్చినగర పంచాయితీలో జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికలో తమ పార్టీ జారీ చేసిన విప్‌ను కొంత మంది కౌన్సిలర్లు దిక్కరించారని వారందరిపైన అనార్హత వేటు వేయాలని అధికారులను కోరడం జరుగుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ పార్టీ గుర్తుపై గెలుపొంది అధికార పార్టీకి మద్దతు తెలిపిన కౌన్సిలందరూ తమ పదవులకు రాజీనామా చేయాలని అలా కాకుండా కొనసాగడం సరికాదన్నారు. ఎర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, బెజవాడ వంశీధర్‌రెడ్డి ఇద్దరు కూడా 2019లో టీడీపీ కోసం పనిచేసి ఆ తరువాత ఆపార్టీ ఓడిపోవడంతో అందులో తాము ఉండలేమని మీవైఎస్సార్‌సీపీలోకి చేర్చుకోండని బతిమిలాడుకుని చేరారన్నారు. పార్టీలో చేరి పదవులు పొందడంతో పాటు వారి పనులు చక్కపెట్టుకుటున్నారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారం కోల్పోవడంతో మరలా టీడీపీలోకి వెళ్లి వారి స్వలాభం కోసం, అధికార పార్టీ నేతల వద్ద మెప్పు పొందేందుకు తమ వైఎస్సార్‌సీపీ నేతలు కాకాణిగోవర్ధన్‌రెడ్డి, నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డిల గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. వంశీధర్‌రెడ్డి ప్రస్తుతం తిరుగుతున్న కారు విడవలూరులోని ఎస్టీవర్గానికి చెందిన వ్యక్తికి ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. సదరు కారుకు ఉన్న ఎల్లో నెంబర్‌ప్లేట్‌ను తొలగించి వైట్ నెంబర్‌ప్లేట్ వేసుకుని దర్జాగా తిరుగుతున్నారని దీనిని ఆర్టీఓ అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అధికారం కొసం దొడ్డిదారి తొక్కడం సరికాదని.. ధైర్యం ఉంటే పార్టీకి, పదవికి రాజీనామా చేసి తిరిగి ఎన్నికలో పాల్గొని ప్రజాభిమానంతో గెలుపొంది అప్పుడు మాట్లాడితే బాగుటుందని హితవు పలికారు. తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే కోవూరు ప్రసన్నకుమార్‌రెడ్డి 2012లో తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైఎస్సార్‌సీపీలో చేరి తిరిగి మరలా ఎన్నికల్లో గెలిచిన వ్యక్తి అని.. మీలాగ ఒకపార్టీ గుర్తుపై గెలిచి పదవిలో కొనసాగుతూ పదవికి రాజీనామా చేయకుండా వేరే పార్టీలో కొనసాగడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇలా వ్యవహరిస్తున్న వారు తమ నేతలు గురించి మాట్లాడే అర్హత లేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎన్‌ఎంసీ డిప్యూటి మేయర్ రూపుకుమార్‌యాదవ్‌నుద్దేశించి హితవు పలికారు. తమ పార్టీ ప్రభుత్వ హయాంలో కోవూరు నియోజకవర్గంలో నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యేగా కోట్లాదిరూపాయలతో చేపట్టిన అనేక అభివృద్ధి పనులు కళ్లకు కన్పించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు విసుగెత్తిపోయారని భవిష్యత్తులో ప్రస్తుతం అధికార పార్టీలో కొనసాగుతున్న ప్రజాప్రతినిధులకు సరైన గుణపాఠం చెబుతారన్నారు. ఎస్టీకి ఉన్న కోవూరు ఎంపీపీ అధ్యక్ష పదవిని ప్రభుత్వం ఎస్సీకి కేటాయిస్తే దీనిని కోవూరు ఎమ్మెల్యే ఓసీకి మార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఓట్లు వేసి గెలిపించిన అట్టడుగు వర్గ ప్రజలను ఆదరించాలన్న విషయాన్ని కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు గుర్తించాలన్నారు. ఈసమావేశంలో పార్టీ సీనియర్ నాయకుడు మేనకూరు సీతారామిరెడ్డి, రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ విజయ్‌కుమార్, మండల కన్వీనర్లు సతీష్‌రెడ్డి, షాహుల్, శేషగిరిరావు, నవీన్‌రెడ్డితో పాటు పలువురు బుచ్చి నరగ పంచాయితీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నగరంలో అరకొరగా పచ్చదనం



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** నగరంలో పచ్చదనం అరకొర ఉంది. నెల్లూరు నగరం రోజురోజుకు విస్తరిస్తోంది. రోడ్లకు ఇరువైపులా చెట్లు ఉండాల్సి ఉండగా కొన్ని ప్రాంతాల్లో కనీసం ఒకవైపు కూడా చెట్లు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం. దీంతో రోడ్డు పక్కన బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు చెట్టు నీడ లేక అల్లాడిపోతున్నారు. అప్పుడే వేసవికాలంలా ఎండలు కూడా ఎక్కువయ్యాయి. నగరంలోని జిఎన్‌టి రోడ్డు, మద్రాస్ బస్టాండు, పొదలకూరు రోడ్డు, తదితర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా చెట్లు లేవు. రోడ్లు వెడల్పు చేస్తూ, ఉన్న చెట్లను తొలగించిన అధికారులు వాటి స్థానంలో మొక్కలను వేయకపోవడం గమనార్హం. పూర్తిస్థాయిలో పచ్చదనం లేకపోవడం వల్ల నగర ప్రజలు అవస్థలు పడుతున్నారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ప్రజలు చెట్టు నీడ కోసం నిరీక్షిస్తున్నారు. ఎక్కడైనా చెట్టు నీడ ఉందంటే అక్కడే సేద తీర్చుకుంటున్నారు. రానున్న వేసవికాలంలో ఎండవేడికి ప్రజలు తట్టుకోలేక తీవ్ర అవస్థలు పడే దుస్థితి కనిపిస్తోంది. అధికారులలో ముందు చూపు కొరవడడంతో పచ్చదనంతో ఉండవలసిన ప్రాంతాలు బోసిపోయి ఉన్నాయి. గతంలో కొన్ని ప్రాంతాల్లో నాటిన చెట్ల వల్ల అక్కడి ప్రజలు ప్రస్తుత వేసవిలో సేద తీర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైన చెట్లను నాటే విధంగా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు ఆశిస్తున్నారు.

# ఔట్సోర్సింగ్‌లో పనిచేస్తున్న కార్మికులకు వస్తువులు పంపిణీ



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పురపాలక సంఘం ప్రజారోగ్య విభాగం ఔట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేయుచున్న వారికి ప్రతి సంవత్సరం ఇచ్చు కొబ్బరి నూనె, సబ్బులు, చెప్పులు బుధవారం కావలి పురపాలక సంఘ కార్యాలయం నందు కావలి మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, ఆర్వో చేతుల మీదుగా ఔట్సోర్సింగ్ కార్మికులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఔట్సోర్సింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# కోడిపందాలు ఆడుతున్న ఇద్దరు అరెస్టు నగదు స్వాధీనం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి రూరల్ మండలంలో సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ జి.రాజేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు రూరల్ మండలంలో కోడిపందాలు ఆడుతున్నట్లు సమాచారం అందడంతో జి.రాజేశ్వరరావు ఎస్ఐ తిరుమలరెడ్డికి ఆదేశాలు ఇవ్వగా సిబ్బందితో కలిసి చిన్న రాముడు పాలెంలో కోడిపందాలు ఆడుతున్న వారి పట్టుకొని వారి దగ్గర నుండి 3200 ఒక కోడిపుంజును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఎక్కడైనా గ్రామాల్లో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు, గంజాయి అమ్ముతున్నట్లు సమాచారం ఉన్నచో వెంటనే కావలి రూరల్ ఇన్స్‌ఫెక్టర్ రాజేశ్వరరావుకు తెలియజేయాలని తెలియ జేసిన వారి సమాచారం గోప్యంగా ఉంచుతామని వారు తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 17 మందికి జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 17 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10,000 చొప్పున మొత్తం 17మందికి 1,70,000లు జరిమానా తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యతతో సిబ్బంది విధిలు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ ఆచారి కేసుల వివరాలు వెల్లడించారు.

## క్యాంపస్ సెలక్షన్లో ఎంపికైన విద్యార్థినిలకు అభినందనలు

**వాకాడు/ కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని విద్యానగర్‌లోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ ఆఖరి సంవత్సరం చదువునున్న వివిధవిభాగాలకు చెందిన విద్యార్థులకు ప్రముఖ ఇన్ఫోసిక్ కంపనీ ప్రాంగణ ఎంపికలు జనవరి నెల 23న నిర్వహించారు. దీనిలో ముందుగా రాతపూర్వక పరీక్ష నిర్వహించగా మొత్తం 230 మంది హాజరైయ్యారు. వీరిలో 44 మంది టెక్నికల్ రౌండ్ ఎంపిక అయ్యారు. జనవరి 25న 44మంది విద్యారనిలకు టెక్నికల్, ముఖాముఖగా నిర్వహించారు. ఈ చివరి ఇంటర్వ్యూలో 22మంది విద్యార్థులు సంవత్సరిక వేతనం రూ. 3. 6లక్షలతోకు ఎంపికయ్యారు. కళాశాల డైరెక్టర్ డా.వి.విజయలమార్ రెడ్డి మాట్లాడుతూ ఎంపికైన 22మంది విద్యార్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రాంగణ ఎంపికల అఫ్టకారి డా.ఎన్. కిషాందర్, వారి బృంద సభ్యులు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ అలీమ్ భాష కమిషనర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికులైన 84 మందికి యూనిఫామ్ పంపిణీ చేస్తామన్నారు కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వహించుకోవాలన్నా ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మునివెంకటప్ప మున్సిపల్ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.



## హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** హిమాచల్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు విచ్చేశారు. వారికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆలయ అతిథి గృహంలో వారికి ఘనంగా స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించటం జరిగింది. అనంతరం స్వామి. అమ్మవార్ల దర్శనం చేసుకున్న వారికి వేద పండితుల చేత ఆశీర్వా దంతో పాటు వాయులింగేశ్వరుని తీర్థ ప్రసాదాలు. చిత్రపఠాన్ని అందజేశారు.



## అబాకస్‌లో ఆర్సీపీ గురుకులం విద్యార్థుల ప్రతిభ

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా స్థాయిలో 'విశ్వం ఎడ్యుటెక్' వారు నిర్వహించిన అబాకస్ పోటీల్లో తొట్టంబేడు మండల పరిధిలో గల ఆర్సీపీ గురుకులం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఈ పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న కె.సునీల్ అబాకస్ పోటీల్లో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొందారు. అదే విధంగా బీపీ అగ్రహారంలో ఉన్న ఢిల్లీపబ్లిక్ స్కూల్లో నాలుగవతరగతి విద్యార్థి పి.లాస్య అబా కస్ జూనియర్ లెవెల్‌వన్‌లో పోటీల్లో గెలుపొందారు. ఈ విద్యార్థులకు విశ్వం ఎడ్యుటేక్ వారు బహుమతులు ప్రధానం చేశారు. కాగా అబాకస్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్కూల్ కరెస్పాండెంట్ కేవీ ఢిల్లీబాబు, హెడ్మాస్టర్ డాక్టర్ జె.సుప్రజ, ఉపాధ్యాయులు నాగేశ్వరి, షకీలా, బాబు, ప్రశాంత్, అరుణ, రేవతి అభినందనలు తెలియజేశారు.



## స్వర్ణముఖి నదిలో యువకుడు మృతి

**వాకాడు, మేజర్‌న్యూస్:**

మండలంలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలోని బుధవారం గేలం ద్వారా చేపలు పట్టుటకు వెళ్లి నది ఒడ్డు మీదా నుండి జారీ పడి యువకుడు మృతి చెందారు. వివరాలకు వెళ్లితే వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఇన్నమాల సుకుమార్(27) ప్రమాదవశాత్తు నీటి గుంటలో మునిగిపోయి మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



## నూతన బస్ సర్వీసులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**వాకాడు/కోట, మేజర్‌న్యూస్:** వాకాడు డిపో చరిత్రలో మొదటి సారి 6 కోట్ల రూపాయలతో 10 నూతన బస్సులను ప్రారంభించడం జరిగిందని గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ తెలిపారు. కోట ఆర్టీసీ బస్టాండులో బుధవారం కొత్త బస్సులను ప్రారంభించారు. డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు.గతంలో ఎప్పుడైనా ఎక్కడైనా నూతన బస్సులు ప్రారంభించిన దాకలాలు లేవన్నారు.2 నెలల క్రితం ప్రజల సౌకర్యర్థం వాకాడు డిపో నందు 2 నూతన బస్సులను ప్రారంభించామన్నారు. ఈ 10 కొత్త బస్సులను తిరుపతి, చెన్నై, ప్రొద్దుటూరు, కడప, ప్రాంతాలకు వాకాడు డిపో నుండి నూతన బస్సు లను నడపడం జరుగుతుందన్నారు. ఈ నియోజకవర్గానికి బస్సులును మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, టిడిపి



నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, నెల్లూరు మోహన్ రెడ్డి, కుంచం దయాకర్, తీగల సురేష్ బాబు పాల్గొన్నారు.

## మహిళలు రవాణా రంగంలో సేవ చేయడం గొప్ప విషయం


### మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ అటికా నాజ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని, ఏ క్రమంలో రవాణా రంగంలో సైతం కండక్టర్లుగా సేవలు చేయడం గొప్ప విషయమని ప్రాంతీయ రవాణా కార్యాలయపు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అటికా నాథ్ కొనియాడారు. బుధవారం స్థానిక రీజనల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరుగుతున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రయాణికులకు సురక్షిత, భద్రతతో కూడుకున్న ప్రయాణాన్ని అందించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళా కండక్టర్లతో అవగాహన కార్యక్రమాన్ని ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంవిఐ అటికానాజ్ మాట్లాడుతూ ఒక మనిషి ప్రాణం అన్నింటికంటే చాలా విలువైనదని, కాబట్టే విధులకు గాని మరి ఏ ఇతర కారణాల నిమిత్తం ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్రవాహనం అయితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవింగ్ చేసేవారు సీట్‌బెల్ట్ పెట్టుకోవాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనానికి గాని లేదా ఆటోలో గానీ లేదా వారి బస్సులోనే గాయపడిన వ్యక్తిని సమీప హాస్పిటల్‌కు తక్షణం తీసుకెళ్లాల చర్యలు తీసుకోవాలన్నారు. అలా తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం స్కీం ఫర్ గుడ్ సమ్మరిటన్ అనే పథకం ద్వారా ఐదు వేల రూపాయలు పారితోషికంగా బహుమానం అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి.విశ్వనాథ్, తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ,అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్లు కళ,చాందిని పాల్గొని మహిళా కండక్టర్లకు ప్రమాదాల నివారణపై తగు సూచనలు సలహాలు అందజేశారు.





## వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్‌గా శాంతినాడార్

**తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్‌న్యూస్:** వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 302 (రాయలసీమ, తమిళనాడు, కర్ణాటక, కేరళ)రాష్ట్రాల డిప్యూటీ గవర్నర్‌గా తిరుపతికి చెందిన వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ సభ్యురాలు అయినటువంటి శాంతినాడార్‌ను వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ప్రభావతి ఎన్నుకున్నారు. డిస్ట్రిక్ట్ 302 పరిధిలో ఉండే వాకర్స్ అసోసియేషన్‌లను బలోపేతం చేసి సమాజసేవకు నడుం కట్టి అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తానని శాంతినాడార్ అన్నారు. వాకర్స్ శ్రయస్సు కొరకు ఆరోగ్య అవగాహన సదస్సులను, రక్తదాన శిబిరాలను నిర్వహించి ఆరోగ్య పరిరక్షణను దోహదపడేందుకు కృషి చేస్తానని చెప్పారు. తనకు ఈ పదవి రావడానికి కారణమైన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు డా.రవి రాజు, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, మాధవ నాయుడుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## ఘనంగా మీడియా అసోసియేషన్ ఏర్పాటు

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు కార్యక్రమం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్‌లో వైభవంగా జరిగింది. మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ పూర్తి సహాయ సహకారాలతో, అంగ రంగ వైభవంగా జరిగింది. గూడూరు నియోజకవర్గంలోని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఏర్పాటు చేసిన కార్యక్రమంకి ముఖ్య అతిధిగా విచ్చేసిన గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్‌ని శాలువాతో సత్కరించి, బాణా సంచా పేల్చి,మేళతాళాలతో స్వాగతం పలికిన గూడూరు నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు. గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరులో నూతన ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం చాలా సంతోషం దాయకం అన్నారు. నూతన కార్యవర్గంకి ప్రత్యేకంగా హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గంలోని ప్రతీ ఒక్కరికి పేరు పేరునా శుభా కాంక్షలు తెలిపారు. టీడీపీ నాయకులు కనుమూరు హరి చంద్రారెడ్డి మాట్లాడుతూ గూడూరులో ఎలక్ట్రానిక్ మీడియా ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందని, వారికి అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, జిల్లా నాయకురాలు గుండాల భారతి, సీనియర్ నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, రహీమ్‌భాయ్, చిన్న వైయస్సార్, నెలకాస్ట్ శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ ముమ్మడి వెంకటేశ్వర్లుయాదవ్, శివకుమార్, జిల్లాఅట్రాసిటీ మెంబెర్ పెంచలయ్య, మీడియా అసోసియేషన్ అధ్యక్షులు రఘు, గౌరవ అధ్యక్షులు అల్తాఫ్, గౌరవ సలహాదారులు కల్లూరు దయాకర్, మీజూరు మల్లికార్జున రావ్, ఉపాధ్యక్షులు సతీష్, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి పాశిం రవికుమార్, ట్రెజరర్ అనీల్ కుమార్, న్యాయసలహా దారులు పాలేపు రమేష్,కార్యవర్గం సభ్యులు ప్రభాకర్, వెంకటేష్, ఉదయ్, ఖాదర్, తలారి నాగరాజు, కృపానిధి, వెంకటయ్య, నాగరాజు, రాజ్‌న్యూస్‌ప్రతినిధి హరికృష్ణ పాల్గొన్నారు.



# కోవూరులో విద్యాభివృద్ధికి కృషి చేస్తా

- పడుగుపాడు డిగ్రీ కళాశాలకు మౌళిక వసతులు కల్పిస్తాను
- మరోసారి చెబుతున్నా నేను నాయకురాలిని కాను సేవకురాలిని
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**కోవూరు, మేజర్‌న్యూస్ :** చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సారథ్యంలో టీడీపీ కూటమి అధికారంలోనికి వచ్చాక రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ డిగ్రీ కళాశాలలో 5లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డును ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ వైకేఆర్ అండ్ ఆర్ కళాశాల ఇంగ్లీష్ లెక్చరర్ హరిప్రసాద్ రచించి గాయకులు శ్యామల రావు ఆలపించిన పాటకు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలు తన పట్ల చూపుతున్న అభిమానం చూస్తుంటే ప్రజా సమస్యలు పరిష్కార దిశగా మరింత ఉత్సాహంగా పని చేయాలనిపిస్తుందన్నారు. కళాశాలలో అదనపు తరగతి గదులు, ఆడిటోరియం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. విద్యా రంగానికి చేయూతనిచ్చే ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ఈ కళాశాల అభివృద్ధి చేస్తానన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు పెంచే విద్యాబోధన చేయాలని అధ్యాపకులను కోరారు. కళాశాల విద్యార్థులు భవిషత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశీర్వదించారు. తాను సేవకురాలినే కానీ ప్రజలపై పెత్తనం చేస్తున్న నాయకురాలు కానన్నారు. కార్యక్రమంలో మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# విప్‌ను ధిక్కరించిన వారిపై అనర్హత వేటు

## జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు నాగార్జున ధ్వజం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో టీడీపీ నేతలు రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి ప్రజల దృష్టిలో నవ్వుల పాలయ్యారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన అధ్యక్షుడు ఊటుకూరు నాగార్జున తెలిపారు. బుధవారం నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతలు రాజ్యాంగ విలువలను కాల రాశారని అన్నారు. అదేదో ఘనత సాధించినట్లుగా పాత్రికేయ సమావేశాలు నిర్వహించి వారేదో ఘనకార్యం చేసినట్టు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంలో ఏ చట్టం ప్రకారం ఒక పార్టీలో గెలిచి మరో పార్టీకి వెళ్ళచ్చని రాసి ఉందో టీడీపీ నేత రూప్ కుమార్ యాదవ్ చెప్పాలన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీని వీడిన కార్పొరేటర్లు డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో వ్యవహరించిన తీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఆకర్షితులై 40మంది కార్పొరేటర్లు మీ పార్టీలో చేరారని రూప్ కుమార్ యాదవ్ అంటున్నారు. అయితే డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో మీ పార్టీ బీఫామ్‌తో ఎందుకు పోటీ చేయలేక పోయారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ఈరోజు కేవలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన విప్పుకు భయపడి మాత్రమే తెలుగుదేశం పార్టీ బీఫామ్ ఇవ్వకుండా పోటీ చేసింది అన్న విషయం అందరికీ తెలుసని పేర్కొన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ధిక్కరించి ఇండిపెండెంట్ అభ్యర్థికి ఓట్లు వేసిన వారందరూ రూప్ కుమార్ యాదవ్‌తో సహా కార్పొరేటర్లు అందరూ చట్టం ముందు దోషులుగా నిలబడి అనర్హత వేటుకు గురయ్యే రోజు దగ్గర్లోనే ఉందన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. పార్టీ పదవుల్లో ఉండగానే కార్పొరేటర్లపై అనర్హత వేటు వేయించేందుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ.. అవసరమైతే న్యాయ పోరాటం కూడా చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గురించి రూప్ కుమార్ యాదవ్ మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. నారాయణ మంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ వాళ్ళు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తే కనీసం డిపాజిట్లు కూడా రాలేదన్న విషయాన్ని రూప్ కుమార్ యాదవ్ మర్చిపోయినట్టున్నారన్నారు. మొట్ట మొదటిసారిగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచిటీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి గెలిచి ఒక చరిత్ర సృష్టిస్తే దాన్ని ఓర్చుకోలేక మాట్లాడుతున్నారన్నారు. చట్టం మీద గౌరవం రాజ్యాంగం గురించి అవగాహన లేని రూప్ కుమార్ యాదవ్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్‌గా ఉండడం దురదృష్టమన్నారు. టీడీపీ ఎప్పుడైతే బీఫామ్ ఇచ్చి పోటి చేయించలేకపోయిందో అప్పుడే ఆ పార్టీ నైతికంగా ఓటమికి గురైందన్నారు. వైసీపీతో 12మంది కార్పొరేటర్లు ఉన్నప్పటికీ.. ధైర్యంగా పోటీచేసి నైతికంగా తాము విజయం సాధించామన్నారు. రాబోయే రోజుల్లో ఒక పార్టీపై గెలిచి రాజీనామా చేయకుండా మరో పార్టీలోకి వెళ్లే వారికి వైసీపీ న్యాయ స్థానాల నుంచి తీసుకురాబోయే తీర్పు గుణపాఠంగా మారనుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఇద్దరు ఎక్స్ అఫీషియో మెంబర్లు ఉన్నప్పటికీ.. వారి చేత కనీసం ఓట్లు కూడా వేయించుకోలేదని ఎద్దేవా చేశారు.

# మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో జిల్లా కలెక్టర్ భేటీ



**నెల్లూరు, కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని జిల్లా కలెక్టర్ ఆనంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఉదయం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆనంద్‌తో మంత్రి ఆనం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మంత్రికి కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వేగవంతం చేసి ప్రజలకు త్వరగా చేరువయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళడానికి కృషి చేయాలని కోరారు. జిల్లాలో పథకాల అమలులో ఎదురవుతున్న సమస్యలు, పెండింగ్ పనులు, సోమశిల ప్రాజెక్టు సంబంధిత పనులు, ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించారు. ప్రధానంగా విద్యారంగంలో రానున్న నూతన విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి జిల్లా కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు.

సూర్య

# విలేకర్లు కావలెను

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం, సంగం, కొడవలూరు, వెంకటాచలం,మనుబోలు, అల్లూరు, దగదర్తి, వింజమూరు దుత్తలూరు. నెల్లూరు పట్టణంలో దర్గామిట్ట, స్టోన్‌హౌస్‌పేట, వేదాయపాళెం, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9963827227

# ఎమ్మెల్సీని కలిసిన వైసీపీ నాయకులు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని రాంజీ నగర్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 8వ డివిజన్‌కు చెందిన కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పలువురు వైసీపీ కార్యకర్తలు నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో పార్టీకి లభిస్తున్న ఆదరణను తెలియజేశారు. పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.

# పట్టాభిని కలిసిన డిప్యూటీ మేయర్ తహసిన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డిని బుధవారం తన స్వగృహంలో నూతనంగా ఎన్నికైన డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలు విషయాలను చర్చించుకున్నారు.

# నాడు విద్యాదాత.. నేడు నేత్రదాత



**విడవలూరు, మేజర్‌న్యూస్ :** నాడు ప్రధానోపాధ్యాయుడుగా ఉంటూ విద్యను బోధించే విషయంలో అందరికీ ఆదర్శంగా నిలిచిన మడపర్తి రామకృష్ణయ్య (97) నేడు మృతి చెంది నేత్రదానం చేసి ఆ విషయంలో కూడా అందరికీ ఆదర్శంగా నిలిచాడు. వివరాల్లోకెళ్తే విడవలూరుకి చెందిన మడపర్తి రామకృష్ణయ్య అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు. ఆయన కోరిక మేరకు ఆయన కుటుంబ సభ్యులు రామకృష్ణయ్య నేత్రాలను మనసేవా సంస్థ సహకారంతో నెల్లూరు మోడరన్ ఐ హాస్పిటల్‌కి దానం చేసినట్లు తెలిపారు. నేత్రాలను ఐ టెక్నీషియన్ వేణు సేకరించినారు.